సెల్ఫీ విత్ గణేశ్



చివ్వెంల మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో మట్టి గణపతులతో విద్యార్థులు



చివ్వెంల మండలం గాయంవారిగూడెంలో మట్టిగణపతి వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

అర్వపల్లి ఆలయాన్ని సందర్శించిన జిల్లా శంకర్



శంకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను రాష్ట్ర కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యాక మొదటిసారిగా ఈ ఆలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. ఆయనను జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు పడాల సతీష్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, పెద్దులు, సుంకరి వెంకన్న, వీరయ్య, రవి, లింగమల్లు రాసాల రాములు, అర్వపల్లి, రవీందర్‌నాయక్, శ్రీకాంత్, అజయ్, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

తుంగతుర్తి : మండల కేంద్రంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను అడ్డుకోబోయిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడారు. తుంగతుర్తిలోని 4వ వార్డులో గత నెలలుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. నీటి సమస్యను ఎమ్మెల్యేకు చెప్పేందుకు వచ్చిన వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు పెండెం రాంమూర్తి, అజయ్, కొండ రాజు, రమేష్ ఉన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

నూతనకల్ : గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేటకు చెందిన ఎస్‌వీఆర్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గుండె సంబంధ వ్యాధులపై మండల కేంద్రంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్‌కే నాగుల్‌మీరా, ఏలేటి నారాయణరెడ్డి, సాబాధి వెంకట్‌రెడ్డి, తండు సత్యనారాయణ, భూరెడ్డి సంజీవరెడ్డి, తొట్ల ప్రభాకర్‌గౌడ్, నాగం సుధీర్‌రెడ్డి, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ ధ్వంసం

మద్దిరాల : రామచంద్రపురంలో ఓ రైతుకు చెందిన బోర్ మోటార్, స్టార్టర్, పైప్‌లైన్‌లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బాధితుడు తెలిపిన ప్రకారం.. రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంపాటి సురేష్ శుక్రవారం తెల్లవారు జామున వ్యవసాయ పొలం వద్ద అతడి బోరు మోటార్, స్టార్టర్ బాక్స్, పైపులైన్‌లు ధ్వంసం అయ్యినట్లు గుర్తించారు. గతంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు మూడుసార్లు పైపులను, పశువుల పాకను దగ్ధం చేశారని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.

గ్రంథాలయ కమిటీ మండల అధ్యక్షుడిగా యుగంధర్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మండల అధ్యక్షుడిగా పర్సాయపల్లికి చెందిన పందిరి యుగంధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యుగంధర్ తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కిషోర్‌ను శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, ఎంపీటీసీ గీతాసురేష్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీను, వెంకన్న, చిట్టిబాబు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణం

● మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో 30 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల్లో 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జాతీయస్థాయి ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను నిర్మించినట్లు మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ట్యాంక్ బండ్, మహాప్రస్థానంను ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా హైదరాబాద్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారితో మాట్లాడారు. మార్కెట్ నిర్మాణం, దాని ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ ఎండీ ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజుల రెడ్డి, లిటిల్ ఫ్లవర్ హైదరాబాద్ కళాశాల అధ్యాపకులు నాగార్జున కుమార్, రాజశేఖర్, వాణి, వాసవి, వరుణ్, వేణులతో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలోని 455 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. సూర్యాపేట మండలానికి చెందిన 243 మందికి, చివ్వెంలకు చెందిన 68 మందికి, పెన్‌పహాడ్‌కు చెందిన 100 మందికి, ఆత్మకూర్(ఎస్)కు చెందిన 44 మంది కలిపి మొత్తం 455 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, ఆర్‌డీఓ వీర బ్రహ్మచారి, జెడ్పీటీసీ జీడి భిక్షం, తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కృష్ణయ్య, రంగారావు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

27న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర



సద్దల చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

భానుపురి : గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులంతా ఈ నెల 27న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని భానుపురి గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు అనంతుల కృపాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సద్దల చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామూహిక శోభాయాత్ర వాణిజ్యభవన్ మీదుగా పీఎస్‌ఆర్ సెంటర్, పూలసెంటర్ చేరుకొని అక్కడ పూజలు అందుకుని కోర్టు చౌరస్తా, రైతు బజార్ మీదుగా సద్దల చెరువు కట్టపైకి చేరుకోవాలన్నారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సద్దల చెరువు వద్ద మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు చకిలం రాజేశ్వరరావు, దంతాల రాంబాబు, బైరు వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చలమల్ల నర్సింహ, ఆయుబ్‌ఖాన్, గండూరి రమేష్, బ్రహ్మయ్య, శ్రీధర్‌కుమార్, విజయకృష్ణ, దేవిక, రవిచంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ తూరుగంటి అంజన్న మాదిగ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. చివరి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్‌చార్జ్ ములకలపల్లి రవి, రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, పుట్టల మల్లేష్, ఏపూర్ రాజు, పాల్వాయి బాలయ్య, బచ్చలకూరి ప్రసాద్, దైద వెంకన్న, దాసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో సంకినేని గెలవాలని హోమం



హోమం చేస్తున్న తూముల సాయి

పెన్‌పహాడ్ : రానున్న ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సూర్యాపేట ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ బీజేపీ మండల యువ నాయకులు తూముల సాయి శుక్రవారం హోమం నిర్వహించారు. సీతారాంపురంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక హోమం పూజలు చేశారు. సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె ప్రభాకర్, ఒగ్గు వినోద్, పరమేష్, చినపంగి నాగరాజు, ఒగ్గు వేణు, సాయి, రాజు, రఘు, సంతోష్, మధు, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



శాంతినగర్‌లో కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నాగారం : బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శాంతినగర్ గ్రామంలో బీఆర్‌ఎస్‌కు చెందిన కార్యకర్తలు సుమారు 30 మంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. పార్టీలో చేరిన వారిలో షేక్.జాను, షేక్.హుస్సేన్, షేక్.కరీం, బడేసాబ్, ఇస్మాయిల్, రాములు, కమాల్‌సాబ్, నంద, ముక్కసాబ్, వలీ, అక్కమ్మలతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. సైదులు, ఎస్‌కే.వలీ, లింగయ్య, హుస్సేన్, యాదయ్య, కమల్, సత్యనారాయణ, నాగుల్ మీరా, షేక్. జాన్, హుస్సేన్, సంపత్, అక్బర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టెక్నోడీడ్ ఐటీ కంపెనీ చైర్మన్ దామోదర్

నాగారం మండల పరిధిలోని ఈటూరుకు చెందిన టెక్నో డీడ్ ఐటీ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ హైదరాబాద్‌లో ఈటూరు గ్రామ ఎంపీటీసీ చింతారెడ్డి రాజగోపాల్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మరికొంత మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన లింగయ్య, కన్నెబోయిన పెదఉప్పలయ్య, గంగి అవిలయ్య, కడారి లింగమల్లు, కన్నెబోయిన రమేష్, చిన్నఉప్పలయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం



తుంగతుర్తిలో లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్



అర్వపల్లి : సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

తుంగతుర్తి : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావుతో కలిసి గృహలక్ష్మి లబ్ధిదారులకు పథకం మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సృజనపరమేష్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీంసింగ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పులుసు యాదగిరి, తునికి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రావడం లేదని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈఈకి ఫోన్ చేసి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఐబీ డీఈఈ సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసి, మెమో జారీ చేయాలని ఎంపీడీఓ భీంసింగ్‌కు సూచించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీంసింగ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కిషోర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, గ్రామ శాఖ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య, వెంకన్న, యాదగిరి, నర్సయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

మృతుడి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి

నాగారం : ఫణిగిరికి చెందిన బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు తండ్రి కల్లెట్లపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్‌రావు, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, ఎర్ర యాదగిరి, సంకెపల్లి రఘునందర్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, పాదిల రమేష్, వడ్డే పరశురాములు, ఈదుల కిరణ్, మహేష్, మల్లేష్, ఆయా గ్రామాల ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

పర్సాయపల్లి సర్పంచ్‌కు పరామర్శ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పందిరి యుగంధర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు



మద్దిరాల : తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోట గోపి

మద్దిరాల : దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ రాజకీయ జోక్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపీ అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొని మాట్లాడారు. పేదలకు ఇవ్వాల్సిన పథకాలను ఎమ్మెల్యేలు వారి పార్టీ వారికే ఇస్తామని ప్రకటించడం దుర్మార్గమన్నారు. అనంతరం తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కలెపల్లి భాస్కర్, గోరెంట్ల మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత, సీపీఎం మండల కమిటీ సభ్యులు బొబ్బిలి మీనయ్య, నాయకులు వీరయ్య, భాస్కర్, కిష్టయ్య, ప్రసాద్, సోమలక్ష్మి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పేరుతో దందాలు

నూతనకల్ : దళితబంధు, గృహలక్ష్మి పథకాల్లో దందాలకు పాల్పడిన నాయకుడి తీరును నిరసిస్తూ యడవెల్లి గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి మాట్లాడారు. గ్రామంలో దళితబంధు పథకానికి 12మందిని, గృహలక్ష్మి పథకానికి 23మందిని ఎంపిక చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ రాజకీయ పార్టీ నాయకుడు దళితబంధు పథకంలో రూ. 5లక్షలు, గృహలక్ష్మి పథకంలో లక్షకు రూ. 30వేల చొప్పున కాంట్రాక్ట్ మాట్లాడుకొని లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. అనంతరం సర్పంచ్ కొచ్చెర్ల బాబు ఇంటిని ముట్టడించి నిరుపేదలకు పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, ముత్తయ్య, సురేందర్, రాంబాబు, రాము, శ్రీను, వేల్పుల శృతికుమార్, కళమ్మ, నాగేంద్ర, లచ్చమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి..

అర్వపల్లి : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ డిమాండ్ చేశారు. జాజిరెడ్డిగూడెంలో శుక్రవారం జరిగిన న్యూడెమోక్రసీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి, బీసీబంధు, దళితబంధు, డబుల్ బెడ్‌రూం పథకాలను బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మాత్రమే కాకుండా అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని కోరారు. ఈ పథకాలను అధికార పార్టీ వారికి మాత్రమే ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నాయకులు పి.పెద్ద లింగయ్య, వి.బయ్యన్న, పోలెబోయిన మధుకర్, సోమన్న, వెంకటయ్య, మల్లేష్, అవిలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

తిరుమలగిరి : గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య మాట్లాడారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు చోటు చేసుకున్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అందించాలని కోరారు. కార్యక్రమంలో వై.ధీన్‌దయాళ్, బంగారాజు, మల్లయ్య, వెంకన్న, సైదులు, యాకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకం వర్తింపజేయాలి

తుంగతుర్తి : అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంజాల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కేవలం బీఆర్‌ఎస్ కార్యకర్తలకే దళితబంధు, గృహలక్ష్మి పథకాలు అందిస్తున్నారని అన్నారు. అలాగే వెంపటి గ్రామంలో ఇళ్లు లేని పేదవారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు సోమయ్య, సతీష్, శ్రీను తదితరులు ఉన్నారు.



నూతనకల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యడవెల్లి గ్రామస్తులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్, పాల్గొన్న నాయకులు



తిరుమలగిరిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వినాయకుడి విగ్రహాల వద్ద పూజలు



తుంగతుర్తిలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే



తిరుమలగిరిలో గణేశ్ విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో పలు వినాయక మండపాల వద్ద జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పులుసు వెంకటనారాయణ, తడకమళ్ల రవికుమార్, వెంకన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తిరుమని యాదగిరి, తునికిపాటి రాంబాబు, తెడ్డు భాస్కర్, బత్తుల శ్రీను, సామ ఆంజనేయులు, ఉపేందర్, లక్ష్మయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలి

భానుపురి : గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కౌన్సిలర్ గండూరి పావని, బీఆర్‌ఎస్ నాయకుడు కృపాకర్ అన్నారు. శుక్రవారం 45వ వార్డు విద్యానగర్‌లో బంకమట్టి వినాయక విగ్రహం వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం కామ్లేకర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వుల్లి రామాచారి, యాదా కిరణ్, పోతుగంటి మల్లికార్జున్, తెరటపల్లి సతీష్, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, వంగవీటి రమేష్, మిర్యాల శివకుమార్, కామ్లేకర్ హరిప్రసాద్, కామ్లేకర్ శ్రీకాంత్, కామ్లేకర్ భారతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం దూపహాడ్‌లోని సంతోష్ నగర్‌లో గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలు భక్తి మార్గాన్ని ఎంచుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అర్తి శ్రీనివాస్, ఎరుకల సైదయ్య, మల్లేపల్లి వీరభద్రం, కీత సరిత, ఆరె భారతి, విజయలక్ష్మి, కవిత, పుష్పమ్మ, పద్మ, సుజాత, రామనర్సమ్మ, లింగమ్మ, సైదమ్మ, కోటమ్మ పాల్గొన్నారు.

అర్వపల్లి : గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా అర్వపల్లిలోని ముదిరాజ్‌కాలనీలో కట్టిల శరణ్–మంజు దంపతులు శుక్రవారం 500మందికి అన్నదానం చేశారు. అలాగే కొమ్మాలలో గణేష్ మండపం వద్ద మోర్తల శ్రీనివాస్, ఇందు 300మందికి అన్నదానం చేశారు. జాజిరెడ్డిగూడెంలోని సబ్‌మార్కెట్‌యార్డు వద్ద ఉన్న శ్రీకృష్ణకాలనీలో నోముల గణేష్‌యాదవ్, ఇందు 400మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చివ్వెంల మండల పరిధిలో..

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని సైదులు, పేర్ల సైదులు, పేర్ల శ్రీనివాస్, ఉప్పోజు సైదాచారి, ఉప్పోజు కోటేశ్వరి, షేక్ మహ్మద్, నవీన్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : విద్యానగర్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ గండూరి పావని



అర్వపల్లిలోని ముదిరాజ్ కాలనీలో అన్నదానం

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి

సూర్యాపేట రూరల్ : సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ ఆదర్శ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు

అర్వపల్లి : కొమ్మాలలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పాఠశాలల్లో పిల్లలకు వివిధ రకాల క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగధరి వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యురాలు పెసర నర్సమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి సంఘం తరపున శుక్రవారం రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం సంఘం అధ్యక్షుడు పిట్టల జానయ్య మాట్లాడుతూ సభ్యులకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బంటు యాదగిరి, ఉపాధ్యక్షుడు బండారు నాగరాజు, కమిటీ సభ్యులు సైదులు, లింగయ్య, రాములు, జానయ్య, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్లకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కొమ్ము భిక్షం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఎస్.కృష్ణవేణి ఇస్మాయిల్ శుక్రవారం ఆస్పత్రిలో భిక్షాన్ని పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.